క్లుప్తంగా

కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ



మాగనూర్(కృష్ణ): మండలంలోని హిందుపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రధానోపాధ్యాయుడు అఖిల్ కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ఆదివారం జిల్లా కేంద్రంలోని షీలా గార్డెన్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో 7, 8వ తరగతి విద్యార్థులు దివ్య, భార్గవి, కీర్తి, శ్రావణి బహుమతులు గెలుపొందినట్లు తెలిపారు. సోమవారం పాఠశాలలో ప్రార్థన సమయంలో విద్యార్థులను అభినందించారు. క్రీడల్లో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



మరికల్: మండల కేంద్రంలో దత్తాత్రేయ స్వామి ఆలయ వారికోత్సవాన్ని గ్రామస్తులు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ హారతులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదలతో పాటు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ జట్టుకు ఎంపిక



శివశంకర్

ఊట్కూరు: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి శివశంకర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రంలో సబ్ జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు సోమవారం ఉపాధ్యాయులు తెలిపారు. ఈనెల 20 నుంచి వికారాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు.

'రైతు నేస్తం'లో పాల్గొనండి

మీసనగండ్ల: రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించే ఈ కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే యాంత్రీకరణ అనే అంశంపై అవగాహన కల్పిస్తారని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఘనంగా మునిరంగస్వామి ఆభరణాల ఊరేగింపు



భూత్పూర్: మండల కేంద్రంలోని మునిరంగ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం స్వామివారి ఆభరణాలను పట్టణంలోని వీధుల గుండా ఊరేగింపుగా దేవాలయం వద్దకు తీసుకెళ్లారు. వారం రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా వంశపారంపర్య ధర్మకర్తలు, మాల ధారులు మునిరంగస్వామికి పూజలు నిర్వహిస్తారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం నీటి, వసతి సౌకర్యాలు కల్పించారు. మంగళవా రం శకటోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గడ్డం ఎల్లప్ప, బోరంగ్ నర్సింహులు తెలిపారు.

అసైన్డ్ భూములు కేటాయించాలంటూ ధర్నా

జడ్చర్ల టౌన్: రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ అసైన్డ్ భూములను తిరిగి తమకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బూరెడ్డిపల్లి గ్రామానికి చెందిన 50మంది రైతులు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అసైన్డ్‌భూమికి సంబంధించిన సర్వే నంబర్లతో ఫ్లెక్సీ ప్రదర్శించారు. రైతుల ధర్నాకు మద్దతిచ్చిన ఆల్ ఇండియా సమతపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సంగమేశ్వర మాట్లాడారు. 80ఏళ్ల పాటు సాగుచేసుకున్న 45ఎకరాల భూమిని వ్యాపారసంస్థలు, కార్పొరేట్ వ్యక్తులను పెట్టి అధి కారులు రిజిస్ట్రేషన్ చేసి రైతులకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. అధికారులపై చర్యలు తీసుకోవటంతోపాటు భూమిని తిరిగి రైతుల పేరిట రిజిస్ట్రేషన్ చేయాలన్నారు.

రీసర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్: కులగణనలో వివరాలు ఇవ్వని వారు రీసర్వేలో నమోదు చేసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. దాదాపు 96 శాతం పూర్తైందని పలువురు అందుబాటులో లేక పోవడం, ఇతర కారణాల వల్ల సర్వేకు పూర్తి వివరాలు ప్రజలు అందించలేదన్నారు. సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్‌గౌడ్, మాజీ చైర్మన్ రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ గణేష్‌కుమార్, రవికుమార్, కోళ్ల వెంకటేష్, రాజప్ప, శివరాంరెడ్డి, రాజేందర్, కల్లూరు గోవర్ధన్, భాస్కర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠాపన వేడుకలు



ఎర్రాట్‌పల్లిలో పూజలు చేస్తున్న భక్తులు

ఊట్కూరు: మండలంలోని లక్ష్మిపల్లి గ్రామంలో సోమవారం ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ధ్వజస్తంభం, నవగ్రహాలు, నాభిశిల తదితర విగ్రహాలను ఘనంగా ప్రతిష్ఠించారు. హోమం, కలశం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేరేడ్గం పీఠాధిపతి శ్రీసిద్ధలింగేశ్వస్వామి, శాంతానంద్ పురోహిత్ స్వామి హాజరై పూజలు చేవారు. అదే విధంగా ఎర్రాట్‌పల్లి గుట్టపై గల వేంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో గోపాలకృష్ణ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, చంద్రమోహన్, వెంకటయ్య, జంగయ్య, కత్తలప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై వినతి

ధన్వాడ: మండలంలోని మందిపల్లి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కోయిల్‌సాగర్ లింక్ కెనాల్ డీ–16 కాలువ కింద గల వ్యవసాయబోర్లలో నీటిమట్టం తగ్గి వరిపైర్లు ఎండిపోతున్నాయని, నిరుపయోగంగా ఉన్న పల్లె దవాఖాన బిల్డింగ్‌ను గ్రామ పంచాయతీకి కేటాయించాలని కోరారు. ఫించన్ పంపిణీ ,గ్రామ సభలు ఏర్పాటు, రేషన్ డీలర్‌ను నియమించాలి తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, గొల్లనర్సిములు, కంతారెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, కనకంవెంకటయ్య, చింతలవెంకటయ్య, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో మున్నూరు కాపులకు అన్యాయం



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నారాయణపేట: ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో జరిగిన పొరపాట్లతో మున్నూరు కాపు సమాజానికి తీవ్ర నష్టం జరిగిందని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి శివరాంరెడ్డి, సత్యరఘుపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్‌ను మున్నూరుకాపు సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రీసర్వే చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్వహించిన కుల గణన సర్వేలు రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గంగా మున్నూరు కాపులకు తీవ్రనష్టం జరిగేలా ఫలితాలు ఉన్నాయన్నారు. కులగణన రీసర్వే ఆధార్ కార్డ్ అనుసంధానం చేస్తూ ఆయా గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల ద్వారా, పట్టణ ప్రాంతాల్లో, మున్సిపాలిటీల్లో సంబంధిత ఉద్యోగుల ద్వారా సమగ్ర సర్వే జరిపించాలన్నారు. కార్యక్రమంలో సంఘనాయకులు హన్మంత్‌రెడ్డి, స్టాంప్ రాంరెడ్డి, మోట్కూర్ మోహన్ రెడ్డి, బండి గోపాల్‌రెడ్డి, కానుకుర్తి బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

మక్తల్: నారాయణపేటలో జరిగిన డ్రాగన్ షాడోకాన్ కరాటే పోటీల్లో మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు సోమవారం కరాటే క్లబ్ ఫౌండర్ శలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ధరణి, మనివర్ధన్, రేణుక, పూజ, కల్పన, సంగీతలకు అభినందనలు తెలియజేశారు.

క్వారీ లీజు అనుమతులు రద్దు చేయాలి



కొత్తకోట రూరల్: గ్రామ సమీపంలో గల క్వారీ వల్ల ఇళ్లు పూర్తిగా దెబ్బతినడంతో పాటు పంటలు నాశనం అవుతున్నాయని మండలంలోని మిరాసిపల్లి గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. క్వారీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయ రహదారి 44 పక్కన గల నివాస గృహాల సమీపంలో 2012–13లో అప్పటి అధికారులు క్వారీ కోసం అనుమతులు ఇచ్చారు. క్వారీలో పేలుళ్ల వల్ల ఇళ్లు పగుళ్లు వచ్చి పూర్తిగా శిథిలావస్థలోకి వచ్చాయని, అంతే కాకుండా శబ్దాలకు చిన్నపిల్లలు, వృద్ధులు వినికిడి సంబంధిత సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని కలెక్టర్‌కు వివరించారు. తమ కష్టాలను జిల్లా పునర్విభజనకు ముందు ఉమ్మడి మహబూబ్ నగర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. వారి ఆదేశాల మేరకు తహసీల్దార్ క్వారీని మూసివేశారన్నారు. మళ్లీ లీజు పేరుతో క్వారీ పనులు ప్రారంభించేందుకు ఏర్పాటు చేస్తున్నారని, క్వారీ పనులు జరిగితే తమ ఇళ్లు పూర్తిగా పడిపోతాయని, వెంటనే అనుమతులు రద్దు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. క్వారీ నడిపించినట్లయితే క్వారీ సమీపంలో గల ఇళ్ల వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పి.వెంకట్రాములు, కృపాకర్, రాములు, పి.రాములు తదితరులు ఉన్నారు.

శ్రీశైలానికి శివస్వాముల పాదయాత్ర



నాగంపల్లిలో పాదయాత్రగా బయలుదేరి వెళ్తున్న శివస్వాములు

మాగనూర్: మండల పరిధిలోని ఉజ్జెల్లి గ్రామంలోని శివమాలాధారులు శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో మహాపడి పూజ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మల్లన్న నామస్మరణంతో ఆలయం మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని నాగంపల్లికి చెందిన శివస్వాములు ఆంజనేయస్వామి దేవాలయంలో ఇరుముడు కట్టుకొని పాదయాత్రగా శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారం గ్రామ నుంచి శివస్వాములు సోమవారం శ్రీశైలానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని బారం బావి శివాలయం నుంచి శ్రీశైలానికి శివస్వాములు పాదయాత్ర చేపట్టారు. గిరప్ప గురుస్వామి ఆధ్వర్యంలో శివనామస్మరణతో ఇరుముడి ధరించారు. కార్యక్రమంలో ఆలయ సభ్యులు పాల్గొన్నారు.



మాగనూర్ మండలంలోని ఉజ్జెల్లి గ్రామంలో..

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్



కృష్ణలో కేసీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట: తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన మహానేత కేసీఆర్ అని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో మాజీ సీఎం , బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మొక్కలు నాటడం, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే రావడానికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలను అన్ని విధాలుగా ముందుండి నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్లు కన్నా జగదీశ్, చెన్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ గురు లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

కోస్గి రూరల్: కేసీఆర్ ఎంతో మంది యువతకి ఆదర్శప్రాయుడని మాజీ వార్డు సభ్యులు వెంకట్ నర్సింలు, మాజీ ఎంపీటీసీ పోషప్ప అన్నారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం పట్టణంలోని వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. బంగారు తెలంగాణ నిర్మాత, రైతుబాంధవుడు కేసీఆర్ అని కొనియాడారు. కార్యక్రమంలో సాయిలు, హన్మంతు, ఉసెనప్ప, మధు, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

మరికల్: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, సురేఖ, తిరుపతయ్య, బసంత్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కటింగ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్(కృష్ణ): మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కీరలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని షాగార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సలీం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ నాయకులు సుధీర్‌కుమార్ రావు ఆధ్వర్యంలో రాఘవేందర్ కాలనీలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి, జిల్లాపరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు వాహీద్ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం



రికార్డులు పరిశీలిస్తున్న పరిశీలన బృందం

కోస్గి రూరల్: నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అంతర్గత మార్కుల పరిశీలన బృంద సభ్యులు అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో అంతర్గత మార్కుల పరిశీలన బృందం సోమవారం మండల పరిధిలోని మీర్జాపూర్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. బృంద అధికారి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు వచ్చిన మార్కులు పరిశీలించారు. ధ్రువీకరించిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ప్రాధానోపాధ్యాయుడు వెంకట్రాంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పరిశీలకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సిద్ధిరాములు, త్రిగుణ, మల్లేశం, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి



కొత్తపల్లిలో నర్సరీ పరిశీలిస్తున్న ఎంపీడీఓ కృష్ణారావ్

కొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో లక్ష్యం మేరకు నర్సరీల్లో మొక్కలు పెంచాలని ఎంపీడీఓ కృష్ణారావ్ అన్నారు. మండల కేంద్రంలోని నర్సరీని సోమవారం ఎంపీఓ రామన్నతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా మొక్కలకు నీడ పందిళ్లు, గ్రీన్ ట్యాప్‌లు ఏర్పాటు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు, పంచాయతీ కార్యదర్శి శ్రీను నాయక్ సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన..

ఊట్కూరు: మండల కేంద్రంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన నర్సరీని సోమవారం ఎంపీడీఓ ధనుంజయ్యగౌడ్ పరిశీలించారు. మొక్కల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని, ఎండ తీవ్రత నుంచి మొక్కల రక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్‌రావు, పోలప్ప తదితరులు పాల్గొన్నారు.

సబ్ డివిజన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ ప్రతినిధులతో సంఘ నాయకులు

కోస్గి: మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం జరిగిన విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో కోస్గి, మద్దూర్, గుండుమాల్, కొత్తపల్లి మండలాలకు సంబంధించి ఉద్యోగుల సంఘం సబ్ డివిజన్ కమిటీ ఎన్నుకున్నారు. విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్–1104 కోస్గి సబ్ డివిజన్ అధ్యక్షుడిగా నాగులపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా తిరుపతయ్య, కార్యదర్శిగా రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హన్మానాయక్, అదనపు కార్యదర్శిగా వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. కోస్గి మండల అధ్యక్షుడిగా దస్తయ్య, గుండుమాల్ అధ్యక్షుడిగా రామునాయక్, మద్దూర్ అధ్యక్షుడిగా రాఘవేంద్ర చారి, కొత్తపల్లి అధ్యక్షుడిగా మనోహర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ డివిజన్ ప్రతినిధులు గోవిందరాజు, మొగులప్ప, రఘు, రవీంద్రచారి, రమేష్, ఇక్బాల్, శ్రీధర్‌రెడ్డి, శంకర్‌నాయక్, మధుసూదన్ గౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలింపు



ట్రాక్టర్లతో తరలిస్తున్న మట్టి

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం కొందరు అక్రమార్కులు అనుమతుల్లేకుండా అక్రమంగా జేసీబీలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. గమనించిన ఆలయ పరిసరాల గ్రామాల ప్రజలు, భక్తులు అక్రమమట్టి తరలింపును నిలిపేయాలని పలువురు మండిపడ్డారు. ఆలయ ప్రాంగణంలో మట్టిని తీయడంతో గుంతలు ఏర్పడి అమవాస్య, బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు ఇబ్బందులు ఏర్పడుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అక్రమ మట్టి తరలింపును అడ్డుకోవాలని పలువురు డిమాండ్ చేశారు. ఈవిషయంపై ఆలయ ఈఓ మధనేశ్వ రెడ్డిని అడగగా ఆలయ ప్రాంగణంలో మట్టిని తీయడం సరైనది కాదని, మట్టి తరలింపుదారులు మట్టిని తీయడం ఆపకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అనంతరం వారు మట్టి తరలింపును నిలిపి వేసినట్లు తెలిపారు.

సాంకేతికతను ప్రదర్శించేందుకు అవకాశం



ఎన్ఎంఐఎంఎస్‌లో టెక్ ఫియోస్టాలో పాల్గొన్న ప్రముఖులు

రాజాపూర్: విద్యార్థుల్లో పరస్పర సహకారం, సృజనాత్మకత, సాంతికేక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ఎన్ ఎంఐఎంఎస్ యూనివర్సిటీ ఒక అద్భుతమైన అవకాశాన్ని అందించిందని ఆయూనివర్సిటీ డీన్ డాక్టర్ కోటేశ్వర్‌రావ్ పేర్కొన్నారు. రెండు రోజులుగా పోలేపల్లి సెజ్‌లోని యూ నివర్సిటీలో జరిగిన టెక్ ఫియో స్టా–25 ఇన్నోవేషన్ కార్యక్రమం సో మవారం ముగిసింది. ఈ వేడుకల్లో 36 గంటల హ్యాకతాన్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఎన్ఎంషార్క్స్, రోబోరంబుల్ గేమీవర్స్ వంటి వర్క్‌షాప్‌లు అక్కడికి వచ్చిన వివిధ క్యాంప్స్‌ల విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమానికి విశాల్ పెరిఫెరల్ ఓఎస్ ఐబీఎం, మైక్రోసాఫ్ట్, ఎన్‌వీఐడీఐఏ సంస్థల నుంచి ప్రము ఖులు హాజరై న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఎన్ఎంఐఎంఎస్ వీసీ డా.అభిషేక్‌రంజన్, టీసీఎస్ జీఎం, హెచ్ఆర్ శ్రీకాంత్ సూరంపుడి తమ విలువైన సూచనలను అందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అవార్డులు ప్రదానంచేశారు.

విద్యార్థులు ఆందోళన చెందొద్దు



చిన్నంబావి కస్తూర్బా పాఠశాలలో మాట్లాడుతున్న మానసిక వైద్యురాలు పుష్పలత

చిన్నంబావి: విద్యార్థులు వార్షిక పరీక్షలపై ఎలాంటి ఆందోళన చెందొద్దని మానసిక వైద్య నిపుణురాలు పుష్పలత అన్నారు. ఆమె మండలంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విదార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుదూ పరీక్షల్లో సాధించాల్సిన లక్ష్యాలు, తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూ సమగ్ర ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. మానసికంగా ఒత్తిడిని తగ్గించేందుకు యోగా సాధన, ధ్యానం , ఆటలకు కొంత సమయం కేటాయించాలన్నారు. సంవత్సరం మొత్తం చదివిన సిలబస్‌ను గుర్తుచేసుకుంటూ.. కఠినంగా ఉన్న అంశాలపై ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వైద్యాధికారి రాజశేఖర్, జిల్లా ప్రోగ్రాం కోఆర్డీనేటర్ మహేశ్వరాచారి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన



ఖిల్లాఘనపురంలో..

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో సోమవారం పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కులను అధికారులు పరిశీలించారు. ఎంఈఓ జయశంకర్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు కాళీదాస్, మునావత్ సుల్తానా సమక్షంలో వెరిఫికేషన్ టీమ్ సభ్యులు ఎంఎస్ విజయ్ కుమార్, కృష్ణమోహన్, రామకృష్ణ, వెంకటేశ్వర్‌గౌడ్, శ్రీనివాసులు, వెంకటయ్య పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాల్లోని అంశాలను గుర్తించాలన్నారు. విద్యార్థులందరూ మంచి మార్కులతో 100 శాతం ఉత్తీర్ణత, జిల్లాలో ఉత్తమ ర్యాంకులు సాధించాలన్నారు.